2023 - 2024 Sem-1 General Telugu

సాహితీ సౌరభం   యూనిట్-1 రాజనీతి

కవి పరిచయం :- పాఠ్యభాగం - రాజనీతి

కవి - నన్నయ .   కాలం - 11 వ శతాబ్దం

ఆంధ్ర మహాభారతము - సభాపర్వములోని ప్రథమాశ్వాసము నుండి గ్రహించ బడింది.

సారాంశం :- నారదుడు ధర్మరాజుకు కుశల ప్రశ్నలు వేయడం

" ఓ ధర్మరాజా మీ వంశమున వారు పాటించిన ధర్మ పద్ధతిని నీవు ఆచరిస్తున్నావా? నీ మనస్సును ధర్మము మీదనే నిలిపి రాజకార్యాలను ప్రముఖులతో అర్ధ రాత్రి దాటిన తర్వాత ఆలోచిస్తున్నావా? ప్రభుత్వ ఉద్యోగాల్లో యోగ్యులను వాళ్ళ శక్తి సామర్థ్యాలను గుర్తించి నియమిస్తున్నావా? అని నారదుడు ధర్మరాజును ప్రశ్నించాడు. తరువాత మంత్రులుగా ఎటువంటి వారిని రాజు నియమించాలో నారదుడు చెప్పాడు. రాజు విజయానికి రహస్యాలోచన మూలము అని, దానిని ప్రజల చెవిని పడకుండా కాపాడాలని నారదుడే గుర్తు చేశాడు. పురోహితుడి గుణాలను గూర్చి యాజ్ఞికుని గుణాలను గూర్చి తెలిపాడు. ఎటువంటి వారిని సేనాధ్యక్షులుగా నియమించాలో ధర్మరాజుకి తెలిపాడు. ధనము ఎటువంటి వారికైనా గర్వాన్ని మదాన్ని, కలిగిస్తుందని చెప్పాడు. నీ రాజ్యంలో ఆయుర్వేద వైద్యులు

సేవలు చేస్తున్నారు? అని అడిగాడు. పన్నులు వసూలు చేసే రాజోద్యోగుల అర్హతలను నారదుడు ప్రస్తావించాడు.

రాజు చేయవలసిన సంక్షేమ కార్యములు :-

రాజోద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నావా? అని అడిగాడు. సేవకుల దారిద్ర్య దుఃఖాలు ప్రభువుకు కీడు కల్గిస్తాయన్నాడు. మంచి సేవకులకు రాజు సత్కారం చెయ్యాలన్నాడు. యుద్ధంలో రాజు కోసం వీర మరణం పొందిన వీరభటుల బంధువులను పోషించాలన్నాడు. రాజకార్య నిర్వహణకు ధనాపహరులనూ దొంగలనూ నియమించరాదన్నాడు. రాజు దొంగల భయం లేకుండా ప్రజల్ని పాలించాలన్నాడు. అనావృష్టి భయం లేకుండా ఉండాలంటే రాజ్యంలో చెరువులు నిండుగా ఉండాలన్నాడు. పేద రైతులకు ధాన్యం విత్తనాలు, వర్తకులకు అప్పులు ఇవ్వాలన్నాడు. అంగవైకల్యం కలవారిని పోషించాలన్నాడు. శరణన్న శత్రువును సైతం రక్షించాలన్నాడు. మేలు చేసిన వారిని గుర్తించి ప్రశంసించాలన్నాడు. ఆదాయంలో 4 వ వంతు (or) మూడవ వంతు లేక సగ భాగము ఖర్చు చేయాలన్నాడు. గురువులనూ, వృద్ధ శిల్పులనూ, సాధు జనులనూ పోషించాలన్నాడు.

రాజ ధర్మములు :-

రాజు నిత్యం కావలసినవారితో కలిసి కొలువుతీరాలి. రాజు శత్రువుల నుండి తనను రక్షించుకోవాలి. గూఢచారుల ద్వారా శత్రువులను గూర్చి తెలిసికోవాలి. సమబుద్ధితో రాజు లోక వ్యవహారాలు ఆచరించాలి. రాజు వార్తను నిర్వహించాలి. రాజు కోటలో సర్వవస్తువులనూ సమృద్ధిగా ఉంచి, కోటను శత్రుదుర్భేద్యంగా చేయాలి. రాజు అంతశ్శత్రువులను జయించాలి. రాజు శత్రువులపై దండయాత్రలకు వెళ్ళే ముందు శత్రువులపై సామదాన భేద దండోపాయాలను ప్రయోగించాలి. రాజు పదునాలుగు రాజదోషాలను విడిచిపెట్టాలి" అని నారదుడు ధర్మరాజుకు బోధించాడు.

ధర్మరాజు వినయము :-

ధర్మరాజు తాను చేతనైనంతవరకూ అన్యాయ మార్గాలు వదిలి మహాత్ముల చరిత్రలు ఆదర్శంగా తీసుకొని నారదుడు ధర్మబోధ ప్రకారము ఆచరిస్తానని నారదునకు మాట ఇచ్చాడు.

Application :-

ఆధునిక కాలంలో రాజ్యం యొక్క పరిమాణంలోను విధులలోను అనేక మార్పులు సంభవించాయి. రాజ్య పరిధి విస్తరించడంతో ప్రభుత్వ పాలన సంక్లిష్టం మారింది ఫలితంగా రాజనీతి శాస్త్రము నూతన ధోరణులను తాత్విక దృక్పథాన్ని సంతరించుకుంది పారిశ్రామిక విప్లవం తరువాత పెట్టుబడి దారి వ్యవస్థ ఉద్భవించడంతో రాజ్య విధులలో మార్పులు వచ్చాయి. అంతకుముందు రాజ్యం శాంతి భద్రతలు సంబంధించిన విధులను మాత్రమే నిర్వహించవలసి వచ్చేది. కేవలం రక్షణ విధులతో పాటు వర్తక వాణిజ్య వ్యాపారాలను నియంత్రించడం, బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వహించడం మార్కెట్లను నడిపించడం సంక్షేమ పథకాలు నిర్వహించడం మొ॥ విధులను నిర్వహించుట మొదలయింది.

యూనిట్ - 2

గబ్బిలం

గబ్బిలం

కవి పరిచయం

కవి - గుర్రం జాషువా

మాతృభాగం - గబ్బిలం

గబ్బిలం అనే కావ్యంలోని ప్రథమ భాగం నుండి గ్రహించబడింది.

సారాంశం :-

పంచమ జాతిలో పుట్టిన యాచకుడు భారతదేశానికి కుమారుడుగా జన్మించాడు. వాడు దొరికిన దానితోనే తృప్తిపడే అమాయకుడు. తన కష్టాలన్నింటిని దొరికిన ఇంత అన్నంతోనే మరచిపోతాడు. ఆకలి అనే అగ్నిలో కాలిపోతుంటాడు. నాలుగు దిక్కులున్న ఈ లోకంలో దిక్కు లేకుండా పడి ఉన్నాడు. తెలుగు కవిత తన వయస్సులోనే దక్షిణ దేశానికి వలస పోయింది. రఘునాథ నాయకుని పాలనలో ఆశ్రయం పొందింది. ఆ తంజావూరు రాజ్యానికి దక్షిణంగా ఉండే ప్రాంతంలో ఆ దరిద్ర పంచముడు నివసిస్తూ ఉన్నాడు. భారతీయుల పాదాలు కందిపోకుండా చెప్పులు కుట్టి జీవిస్తూ ఉండేవాడు. గాని వచ్చిన ఆ పనికి నిరాకరించలేదు. అతని సేవకు భారతదేశం అతనికి అప్పు పడ్డది గదా అతని కష్టం

లేకపోతే పంటలు పండవు. వాడు చెమ్మటలు ఒడ్చకపోతే ప్రపంచానికే కాదు త్రిమూర్తులకు కూడా ఉండదు.

పాముకు పాలు, చీమకు పంచదార పెట్టే ఈ దేశంలో ధర్మదేవత కూడా పంచముడు ఉంటే ఉలికి పడుతుంది. వానిని ఉద్ధరించే భగవంతుడు లేడు. వాడు చేసుకున్న పాపానికి కారణం వాడికే తెలియదు. అతని రక్తాన్ని ఆహారంగా స్వీకరించే దరిద్ర దేవత అతని ఇంట్లో కాపురం చేస్తుంది. నాలుగ పడగలున్న ప్రాందవ నాగరికత అతనిని చూస్తే బుస కొడుతుంది.

కులం లేని నేను సంతానాన్ని కని ఈ గోతిలో తోయాలా? పుట్టు బానిసకు భార్య ఎందుకు? అని భావించి అతని బ్రహ్మచారిగానే ఉన్నాడు. రోజంతా కష్టపడి సాయంత్రం ఇంటికి చేరి, ఉన్న గంజి త్రాగి బికారిలా అతడు ప్రక్క మీద చేరాడు. బాగా దట్టంగా చీకట్లు వ్యాపించాయి. అతని ఇంటిలో ఒక గబ్బిలం తిరగసాగింది. దాని రెక్కల గాలికి ఇంటిలోని దీపం ఆరిపోయింది. ఆ చీకట్లో తిరిగే ఆ గబ్బిలాన్ని చూడగానే అతని మనసులో అనేకమైన ఆలోచనలు బయలుదేరాయి అప్పుడతడు దానితో ఇలా చెప్పసాగాడు.

పేదలకు నీ వంటి పక్షులు గాక ఆప్తులు ఎవరుంటారు దేవాలయాల్లో నివసిస్తూ మా వంటి మనుష్యులకు లేని గౌరవాన్ని పొందుతున్నారు. నీవు గబ్బిలాల రాణివి. నీ సంతానానికి నీ తల్లిదండ్రుల తపస్సులకు శుభం కలగాలి. లోకమంతా నిద్రపోతున్న ఈ సమయంలో నా ఇంట్లో తిరుగుతున్నావు. ఇది అంటరాని వాడు నివసించే ఇల్లు నీవు దేవతల సన్నిధిలో ప్రసాదాలు ఆరగిస్తావు. అట్టి అదృష్టవంతురాలవు అయిన నీవు అన్నం దొరకని పేద ఇంట్లోకి ఎందుకు వచ్చావు. ఓ గబ్బిలమా చక్కగా సంసారం చేసుకుంటూ ఉన్నతస్థితిలో ఉయ్యాలలూగుతూ మునులగా తపస్సు చేసుకుంటూ ఉండే నీవు ఈ రాత్రి వేళ దరిద్రుడనైన నన్ను ఓదార్చడానికి వచ్చావా? నీవు మర్యాదకు అర్హురాలవు. ప్రశాంతమైన ఈ రాత్రి అందరిని నిద్ర పుచ్చింది కాని నన్ను మరచి పోయింది. ఎందుకంటే నేను అంటరానివాడను కదా! కఠిన సిద్ధాంతంతో నా నోరు మూయించి నా తిండి వారు తింటున్నారు. నీవు గుడిలో ఉన్నప్పుడు పూజారి తగిన సమయం చూసి శివునికి నా కథ వినిపించు పూజారి విన్నాడంటే నీకు శిక్ష తప్పదు. శివుడు కూడా కోపిస్తాడు. బాగా చీకటి పడింది నీవు ఇక బయలు దేరు!! రెక్కలతో విసిరి నా శ్రమను పోగొట్టావు. నీకు ఉపకారం చేయుతను. నాకు ఉద్యోగ బలం లేదు

నిన్ను కీర్తించడానికి తగిన కులం గాని, అర్హత గాని నాకు లేవు. నేను ధనవంతుడిని కాను. నీలా తప్పులు చూపి నీతులు చెప్పడానికి గొప్ప కులంలో పుట్టలేదు. నీలా మృగ పక్షి ధర్మాలు రెండు ఉన్నాయి. ప్రజలు నీ ముఖాన్ని అనుభంగా భావిస్తారు. కాని అటువంటి నియమాలు నాకు లేవు. శివునిలా నా సందేశం వినిపించు శివుడు సృష్టికర్త. నీవు సృష్టివి. నీవు చెప్పేది సత్యం అందుచేత పిరికితనం వద్దు. మానవుడు ప్రవేశించటతో దేవుని గుడిలో ఉండే నీవు శివునికి నా నమస్కారాలు తెలియజెప్పు. ఆకాశ మార్గంలో శివుడు నీకు కనిపిస్తాడు. నీవు ఆకాశంలో తిరుగుతుండగా మెరుపు ముత్యాల మాదిరిగా చిత్ర జల్లులు నీవు కురిపిస్తావు. కొంత కాలం లోకమంతా తిరుగుతూ సంసార దు:ఖాలనుంచి మరచి హాయిగా తిరిగిరా. తపస్సు చేసే నీ మనస్సు ఖాళీ నిండి ఉంటుంది. ఖాళీ ఉంటేనే కదా నాకు నా కథ అర్థమయ్యేది. బిడ్డలకు పాలు ఇచ్చి పెంచిన గొప్ప ఇల్లాలివి నా బాధలు తొలగించడానికి వచ్చిన కామధేనువువి. నీవు పుణ్యాలయివి. నీ గొప్పతనాన్ని నీ బిడ్డలు చెప్పి అంగీకరిస్తారు. కైలాసం శిఖరంపై ఉయ్యాలలూగి హాయిగా తిరిగి రా! నీ చిన్ని పొట్ట నింపడానికి ఇంత నీరు ఫలహారం చాలు కదా! ఎన్ని దినాలయినా తిరిగి రావచ్చు ఆ ఆహారం సరిపోతుంది. నీవు నాలాగా పుట్టు బానిసవు కాదు గదా!

Application

జాషువా అస్పృశ్య కుల అనుభవాలను సాహిత్య సంప్రదాయముల నుండి మినహాయించింది. ఈ సామాజిక వాస్తవికతను లక్షలాది మంది తోటి అంటరాని వారి ఆత్మ ప్రతినిధి స్వరం ద్వారా వ్యక్తీకరించారు. జాషువా తనను తాను ఏకలవ్యగా బ్రాహ్మణేతర హిందూ మతం త్రిప్త మెరుగు చూపే ఆధిపత్య సాహిత్య మరియు యుద్ధ సంప్రదాయములకు సైద్ధాంతిక పోటీదారుగా చూపించుకుంటూ గబ్బిలం చెడు శకునాన్ని సూచిస్తుంది మరియు స్థానిక సంస్కృతిలో పక్షి తరచూ అంటువుగా పరిగణించబడునట్లు అదే విధంగా అంటరాని వ్యక్తి మానవుడిగా పరిగణించబడడు మరియు ప్రాథమిక మానవ అవసరాలు మరియు గబ్బిలం మధ్య సారూప్యతను బయటకు తీయడం ద్వారా జాషువా అంటరాని వారి జీవిత వాస్తవికతను శక్తివంతంగా చిత్రీకరిస్తాడు. జాషువా మాటల్లోనే చెప్పాలంటే గొప్ప రాజుల మాదిరిగా కాకుండా హంసలు మరియు చిలుకలు వంటి సున్నితమైన పక్షులు అతని దూతగా మారలేవు అందుకే నేను తృణీకరించబడిన వారి ఇళ్లకు క్షేమం తప్పకుండా వచ్చే గబ్బిలాన్ని అతని దూతగా ఎంచుకున్నాను.

యూనిట్ - 3

అలరాస పుట్టిళ్లు

కవి - శ్రీమతి కళ్యాణ సుందరీ జగన్నాథ్

అలరాస పుట్టిళ్లు కథ ఒకప్పటి జమిందారుల కాలంలో జరిగిన కథ. జమిందారులు తమ ఇళ్లల్లో ఆడవారిని ఎలా పెంచుతారో తెలిపే కథ. ఆనాటి కాల కుల కుటుంబ సంప్రదాయాలే ముఖ్యమని నమ్మే జమిందారుల మనస్తత్వాన్ని చూపే అన్యాయాలను దుర్మార్గాలను వర్ణించే కథ. జమిందారులు బయటకు తెలియకుండా చూసే జాగ్రత్తలను వివరించే కథ.

సారాంశం :-

ధనవంతుల కుటుంబాల్లో ఆచార వ్యవహారాలకు, సంప్రదాయాలకు పరువు ప్రతిష్టలకు ఇచ్చినంత విలువ స్త్రీలకు గాని, వారి ప్రేమకు గాని ఇవ్వరని నిరూపించే కథ ఇది. ధనవంతులు తమ స్థాయి కులం తక్కువ వాడిని తమ చెల్లెలు ప్రేమించినా వివాహం చేయరు అని తెలియచేస్తూ దాని పర్యవసానాలు తెలియచెప్పే కథ. "అలరాస పుట్టిళ్లు". దీని రచయిత కళ్యాణ సుందరి ఆ గ్రామంలో మునసబు ఊరి పెద్ద. అతని పెద్ద కొడుకు సుబ్బారాయుడు మునసబుకు మరికొంతమంది కుమారులు సత్యవతి అని కూతురు ఉండేవారు.

మునసబు భార్య మరణించడంతో అక్కమ్మ తల్ల అతని కూతురు సత్యవతి పాలిచ్చి పెంచింది. అక్కమ్మకు సత్యవతికి మంచి స్నేహం కుదిరింది. దాపరికాలు లేకుండా స్నేహితులుగా ఉండేవారు. సుబ్బారాయుడు ఎదిగి వచ్చిన తరువాత మునసబుగారి నుండి అధికారులతో పాటు అతని వంశ ప్రతిష్టను ఆచార వ్యవహారాలను దర్జాను అహంకారాన్ని వారసత్వంగా తీసుకున్నాడు. సత్యవతికి వయస్సు పెరిగేకొద్దీ చెంగల్రాయునితో చనువు పెరిగింది అది క్రమంగా ప్రేమగా మారింది. చెంగల్రాయుడు పొలం నుండి వచ్చేటప్పుడు పూలు తెచ్చి సత్యవతికి ఇచ్చేవాడు. ఆమెకు ఆరోగ్యం బాగా లేకపోతే నిమ్మపాలు ఇచ్చేవాడు. ఒకసారి చిలుక పిల్లను తెచ్చాడు. దాని కోసం పట్నం నుంచి ఒక పంజరం కొని తెచ్చాడు. ఆమె కూడా అతడు క్షేమంగా ఉండాలని అమ్మవారి కుంకుమ తెచ్చి అతనికి బొట్టు పెట్టేది. తాను డబ్బు సంపాదించి ఆమెను చేసుకుంటానని అతడు ఆమెతో చెప్పేవాడు.

సత్యవతి చెంగల్రాయుల వ్యవహారం ఇతరుల ద్వారా విన్న సుబ్బారాయుడు పరువు పోతుందని భయపడ్డాడు. ఆ రాత్రికి చెంగల్రాయుని పిలిపించి తన ఇంటి నుంచి వెళ్ళిపొమ్మని ఆదేశించాడు. తెల్లవారకుండానే చెంగల్రాయుడు వెళ్ళిపోయాడు. సత్యవతి కొంతదూరం అతనితో వెళ్ళింది. అక్కడ కూలబడి ఏడవసాగింది.

చెంగల్వరాయుడు డబ్బు సంపాదించాలనే కోరికతో రంగూన్ వెళ్ళాడు. సుబ్బారాయుడు సత్యవతికి ఒక సంబంధం చూసి పెళ్ళి చేశాడు. సత్యవతి అత్తవారింటికి వెళ్ళినా భర్తతో సంసారం చేయడానికి ఆమె మనసు అంగీకరించలేదు. ఆ రాత్రి పుట్టింటికి బయలుదేరింది. కాని గోసతేరు పొంగి ప్రవహిస్తుంటే భయపడి వెనక్కు వెళ్ళింది. మరి తర్వాత రాత్రికి పుట్టింటికి వచ్చింది. వివాహం అయి పదిహేను రోజులు గడవకుండానే పుట్టింటికి వచ్చిన సత్యవతిని చూసి సుబ్బారాయుడు భగ్గుమన్నాడు. అక్కమ్మను వెంట తీసుకొని అత్తవారింట్లో విడిచి వచ్చాడు. వివాహం అయిన తరువాత చెంగల్వరాయుని మళ్ళీ కలవడం సాధ్యం కాదని అక్కమ్మ చెప్పింది కాని సత్యవతి మాట్లాడలేదు.

సత్యవతిని అత్తవారింట్లో మళ్ళీ ఒప్పించి భర్త వద్దకు పంపడానికి ప్రయత్నించారు. ఆ రాత్రి ఆమె పారిపోయి పుట్టిల్లు చేరింది. సుబ్బారాయుడు సహించలేకపోయాడు అది తన పరువు-ప్రతిష్టలకు భంగకరం అనుకున్నాడు. ఆ రాత్రికే ఆమెను అత్తవారింట్లో దించి వస్తానంటూ ఆమెతో బయలుదేరాడు గోసతేరు దగ్గరకు వెళ్ళాడు. గోసతేరు పొంగి ప్రవహిస్తోంది. బల్లకట్టు పైని సుబ్బారాయుడా సత్యవతి కాదంటున్నా బలవంతంగా ఎక్కించి బయలుదేరాడు.

ఏ పల్లెటూరికో ఇంటికి చేరి అత్తవారింటి దగ్గర దించి వచ్చానని, లోపలికి వెళ్ళడానికి మొహం చెల్లలేదని చెప్పాడు. తెల్లవారిన తరువాత సత్యవతి కోసం ఎంత వెదికినా ఆమె కనిపించలేదు. చెంగల్రాయుడు రంగూన వెళ్లిన తరువాత అతడే మరణించినట్లు తెలిసింది.

సత్యవతిని తీసుకువెళ్ళి వచ్చిన నాటి నుండి సుబ్బారాయుడు నిర్లిప్తంగా ఉన్నాడు. దేనిని పట్టించుకొనేవాడు కాదు. క్రమంగా ఆస్తులన్నీ కరిగిపోయాయి. చెల్లెండ్రకు ఏవో సంబంధాలు చూసి పెళ్ళిళ్ళు చేశాడు తమ్ముళ్లు కూడా బతుకు తెరువు కోసం పట్నానికి వెళ్లారు. ఇల్లు పాడుబడింది. సుబ్బారాయుడు మంచం పట్టాడు. రోగం ఏమిటో వైద్యులకు అంతు పట్టలేదు. సుబ్బారాయుడు క్రమ క్రమంగా క్షీణించాడు. ఇవ్వాళో సుబ్బారాయుడు రేపో అన్నట్లు పరిస్థితి ఉండి అతని భార్య బంధువులందరికీ కబురు చేసింది. ముందుగా అక్కమ్మ ఆ తరువాత అతని తమ్ముడు వచ్చారు. మగతగా ఉన్న సుబ్బారాయుడు సత్యవతి వచ్చిందా? అని అడుగసాగాడు. తెల్లవారు జామున సత్యవతీ! సత్యవతీ! అని పిలిచాడు ఇంకా రాలేదు అక్కమ్మ బదులిచ్చింది. [illegible] పొంగింది కనుల్లో తడి తాను బల్లకట్టు ఎక్కాను సత్యవతిని తానె బల్లకట్టు మీద వదిలేశాను. సత్యవతి రాదు

గోసతేరు మింగేసింది నేను నా చేతులారా బల్లకట్టు మీద నుంచి గోసతేరులోకి తోసివేసాను అంటూ నిజాన్ని చెప్పి తన తప్పును అంగీకరించి కనులు మూసాడు. సత్రవేలిని పరువు కోసం, సంప్రదాయం కోసం, ఆచారం కోసం దర్పం కోసం సుబ్బారాయుడే చంపాడని అర్థం అయింది. సత్రవేలి మరణానికి కారకుడైన సుబ్బారాయుడు పశ్చాత్తాపంలో కుంగిపోయి ప్రాణంచు తనకు తానే శిక్ష వేసుకున్నాడు నేనే సత్రవేలిని చంపాను అంటూ సుబ్బారాయుడు కళ్ళు మూసాడు. చంద్రమ్మ తల దగ్గర పెట్టడానికి దీపం తెచ్చింది.

Application :-

మహిళలు చదువు మరియు ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటం ద్వారా వారి భద్రతను పెంపొందించుకోవచ్చు.

సమాజంలో మహిళల పట్ల ఉన్న దృక్పథాన్ని మార్చడం మరియు వారిని గౌరవంగా చూడటం

బాల్య వివాహాల వల్ల కలిగే అనారోగ్యాల నుండి హింస, మరియు అవకాశాల లోపాలను నివారించడం

మహిళల ఫిర్యాదులను పరిష్కరించడానికి మరియు వారికి సహాయం చేయడానికి పోలీసు మరియు ఇతర సహాయక బృందాలను ఏర్పాటు చేయడం.

భద్రతను పెంచడానికి మరియు సహాయం చేయడానికి టెక్నాలజీని ఉపయోగించడం.

మహిళల భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం మరియు వారికి చట్టాలను మరియు సహాయ కార్యక్రమాలను ఉపయోగించమని ప్రోత్సహించడం.

యూనిట్ -4

అసమర్థుని జీవయాత్ర

కవి - త్రిపురనేని గోపీచంద్

అసమర్థుని జీవయాత్ర తెలుగు నవలల్లో ప్రసిద్ధమైన నవల. కొన్ని ఏళ్లు చదువుకుని ఆదర్శాలు అసమర్థుడైన ఒక విద్యాధికుని వైయక్తికమైన ఆలోచనా విధానాన్ని జీవిత తత్వాన్ని వర్ణించిన నవల ఇది. ఇందులో వాస్తవికత గోచరిస్తుంది.

సారాంశం :-

సీతారామారావు చిన్నతనంలో చాలా ఉన్నతమైన ఆశయాలు కలిగి ఉండేవాడు. ఆదర్శజీవితం గడపాలని కోరుకుంటుండేవాడు. నిత్యం ప్రయత్నిస్తూ ఉండేవాడు. భావనలు, పలుకులు, ప్రవర్తనలు అతని అభిలాషను వ్యక్తమవుతూ ఉండేది. పెళ్ళి పిల్లలూ అతనికి అంత నచ్చేవి కావు. తండ్రులు కూతుళ్ళకు మొగుళ్ళను వెతకటం చాలా హేయంగా భావించేవాడు. సీతారామారావు విషయంలో అసమర్థతకు మానసిక రుగ్మతకు పెద్ద తేడా కనిపించకపోవచ్చు గాని, తెలిసీ ఎటూ తేల్చుకోలేక నిభాయించుకోలేక వేదన పడే సందిగ్ధస్థితి అతనిది. సంప్రదాయాల పొరలను ఛేదించుకుని కులానికి పరిస్థితులకి అనుగుణంగా జీవించలేకపోవడం సీతారామారావు అసమర్థతగా మనం చెప్పుకోవచ్చు.

సీతారామారావు తాను ఆదర్శంగా జీవిస్తున్నానని అనుకుంటాడే గాని లోపాలను గుర్తించడానికి మనసొప్పదు గుర్తించడు కాదు గుర్తించడానికి, రెండింటికి తేడా తెలియక కాదు తెలిసి ఒప్పుకోలేడు. ఎప్పటికప్పుడు అతని బుద్ధికి పలాయనమే తేలికైన పని. సమస్యలు తెలుసు వాటికి పరిష్కార మార్గము తెలుసు కాని వాటిని ఎదుర్కొని ఆచరణలో పరిష్కరించలేడు సీతారామారావు తను ఏ పని చేసినా అది లోపాలను ఎదుర్కోలేని పలాయన ప్రవృత్తిలోనే అదే అతని బలహీనత ఆ బలహీనత లోపానికి అతని అసమర్థతే

సీతారామారావుకి రామయ్య తాత చేతుల్లో నాలుగు రాళ్లుంటే. అంతా మూగుతారు తర్వాత మన మొగం చూడా వాళ్లుండరు అంటూ చెప్పిన మాటలను పెడ చెవిన పెడతాడు కాలం గడిచే కొద్దీ అతనికి కాలం అనుకూలంగా లేకపోవడంతో రోజులు గడవడం కష్టమైంది. ఆ రోజుల్లో కూడా తన వద్ద సాయం పొందిన వాళ్లే ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని ఆలోచిస్తాడే గాని, ఏం చేస్తే తన కష్టం తీరుతుందనే ఆలోచన లేదు ఉద్యోగం ఇప్పించిన మామయ్య గాని ఇచ్చిన మేనేజరు పట్టుగాని మర్యాదతో వాడు సీతారామారావు. అట్లా ఆ సీతారామారావు అజ్ఞాని కాదు. గురుకులం విద్యలో వచ్చిన జ్ఞానానికి తాను పెరిగిన సంప్రదాయానికి

సమస్యలను చూసుకోలేకపోయాడు. అందుకే అతని విషయాలకు ఆచరణకు పొంతన లేకుండా పోయింది. పేరు నిల్పుకోసం తన కుటుంబ భవిష్యత్తును తాకట్టు పెట్టాడు పరిస్థితులు రోజు రోజుకూ క్షీణిస్తున్నా సీతారామారావు బాధ్యత పడలేదు తనవంతుగా ఏ ప్రయత్నం చేయలేదు. ఏది చేసినా మునుపట్ల మెచ్చుటకే ఇలాంటి పరిస్థితిల కుటుంబ ఆర్థిక స్థితి క్షీణించడానికి ఎంత కాలం పట్టదని బయట నుండి చూసేవారికైనా తెలుస్తుంది. ఒక్క సీతారామారావుకు తప్ప. ఎన్ని కారణాలు ఉన్నా ప్రస్తుతం ఈ కారణాలతో సీతారామారావు అసమర్థుడు అని తేటతెల్లమౌతోంది. ఇలా అతని జీవితం గాడితప్పిపోయింది తల ఆలోచనల పుట్ట అయింది తలే కాదు అతని జీవితమే ఆలోచనల గూడు. ఎప్పుడూ ముసుగు పెట్టి పడుకొని కళ్ళు మూసుకొని బాహ్య ప్రపంచాన్ని మరచిపోయి ఆలోచించేవాడు ప్రశ్నమీద ప్రశ్నలు పుట్టుకొచ్చాయి. కాని ఏ ప్రశ్నకు సరైన జవాబు దొరికేది కాదు ఇలా సీతారామారావు మనసు ఆలోచనలతో అతలాకుతలం అయింది.

దానధర్మాలతో చేతికి ఎముకలేని దాత అనిపించుకున్న సీతారామారావు అతికొద్ది కాలంలోనే చేతిలో చిల్లిగవ్వలేని స్థితికి వచ్చాడు. కుటుంబ కష్టముల ఉద్యోగము చూసేది మూనాళ్ళ ముచ్చటే అయింది

కూడ వదిలేసి ముసుగుతన్ని పడుకొని ఈ సమస్యలకు కారణం ఎవరూ అని ఆలోచించే వాడు అసమర్థ సీతారామారావు ఇక ఇంటిని చక్కదిద్దే బాధ్యత భార్య ఇందిర తీసుకోవల్సి వచ్చింది. ఉదయాన్నే పాల మనిషి వచ్చి అమ్మా రెండు నెలల నుంచి డబ్బులు ఇవ్వలేదు ఇప్పించడమ్మా అనడంతో ఇందిర కళ్ళు చెమ్మగిల్లినై ఇంట్లో చిల్లి గవ్వలేదు ఆగిందానికి ఇల్లాగ ఆగావు ఇవ్వాళ కూడ ఆగు రేపు తప్పకుండా ఇస్తాను అని సర్ది చెప్పి పంపింది.

కూతురు చదువు పరంగా బడిలో మాష్టారుకు జీతం ఇవ్వలేక పిల్లకు తనే చదువు చెప్పుకుంది కూరకు అయ్యేదానికి ఇవ్వాల్సిన చిల్లర కూడా రేపు ఇస్తాగా అంటుంది. పొయ్యి కట్టెలు తేవడానికి పక్కింటి కాంతమ్మ దగ్గర 5 రూ॥ అప్పులు తీసుకుంటుంది భర్త గౌరవానికి లోపం రాకుండా తప్పించుకుంటూ తనవంతు మెప్పుకాని అడిగింది ఇలా అని ఎవరివల్ల తనా బాధ్యత తీసుకుంటూ కుటుంబాన్ని నడుపుతుంది.

సీతారామారావు సమాజంల సమస్యలు పొందితేక తన ఆశలను బద్దలైతేక మానసిక సంఘర్షణ పడ్డాడు

Application :-

మనిషి నిజ జీవితంలో తనకు కావలసిన వాటిని కష్టపడి సాధించుకుంటారు. ప్రతి మనిషి హక్కులతో పాటు బాధ్యతలను కూడా పంచుకోవడం నేర్చుకోవాలి. ఒక విద్యార్థిగా, ఉద్యోగిగా, భర్తగా సంఘంలో సభ్యుడిగా ప్రతి విషయంలోనూ బాధ్యతలను పంచుకోవడానికి ప్రయత్నం చేయాలి. మనిషిలో నైతిక, సామాజిక ధార్మిక విలువలు తప్పకుండా ఉండాలి అవి ఉంటే వ్యక్తుల గొప్ప వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుంది. బాధ్యతలను స్వీకరించడం వల్ల మన ప్రతి విషయంలోనూ అనుభవం అనేది ఏర్పడుతుంది. అదే విధంగా ఏ పనినైనా మనసుపెట్టి బాధ్యతలు చేయగలం అనే మనస్తత్వంతో చేయాలి. చేయగలమన్న నమ్మకమే మన చేత ఏ పనినైనా చేయిస్తుంది బాధ్యత అనేది అభివృద్ధికి దారితీస్తుంది. ఈ విధంగా పని చేయాలనే నమ్మకం మనిషిలో బాధ్యతలను మెల్లగా అభివృద్ధి చేస్తే ఆ బాధ్యతలను అందరూ పంచుకుని వాటిని సక్రమంగా నిర్వర్తిస్తే అప్పుడు ప్రతి కుటుంబం, సమాజం దేశ వ్యవస్థ అంతా సవ్యంగా ఉంటుంది.

యూనిట్ -5

మూడు రాజ్యాల శిఖరాలు

మూడు రాజ్యాల శిఖరాలు అనే అంశం తెలుగు సాహిత్యంలో చాలా ప్రాముఖ్యమైనది. ఇది తెలుగు భాష వికాసంలో కీలకమైన మూడు కవులను గురించి తెలియజేస్తుంది. ప్రధానంగా తిరుమల రామచంద్ర వేటూరి ప్రభాకర శాస్త్రి మరియు మానవల్లి రామకృష్ణ కవి గురించి వివరిస్తుంది. ఈ అంశం యొద పుస్తకాలు, పత్రికల్లో వారిపై ఇతర జాబులు.

తిరుమల రామచంద్ర :-

వీరు ఆధునిక తెలుగు కవిత్వానికి ఒక దిక్సూచిగా నిలిచారు. వీరు తెలుగులో అనేక కవితలు, నవలలు నాటకాలు రాశారు వీరి రచనలు తెలుగు సాహిత్యానికి గొప్ప సహకారం అందించాయి.

వేటూరి ప్రభాకర శాస్త్రి :

వీరు తెలుగు గీతాలను రాయడంలో చాలా పేరు గడించారు. వీరు భక్తి ప్రేమ మరియు ప్రకృతి గురించి కవితలు రాశారు.

మానవల్లి రామకృష్ణ కవి :

1890 సం॥ల మృగావతి అను కావ్య రచన చేశారు ఇది ఆయన మొట్టమొదటి కావ్యం. ఈ కావ్యం వైజయంతిలో పత్రికలో మొదటగా ముద్రించబడింది.

తిరుమల రామచంద్ర సంపాదకుడు రచయిత స్వాతంత్ర్య సమరయోధుడు. భాషావేత్త తిరుమల రామచంద్ర మాతృభాష తెలుగుతో పాటు కన్నడ తమిళ సంస్కృతం ప్రాకృతాది భాషల్లో ప్రావీణ్యం కలిగిన బహుభాషా వేత్త. రకరకాల వృత్తులు చేసి వివిధ అనుభవాలు సంపాదించి విస్తృత లోకానుభవశాలి అయిన రామచంద్ర తనను తాను అనర్ఘంగా భాషా సేవకుడు అని అభివర్ణించుకునేవారు. ఈయనకు 1991 లో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, గుంటూరు జిల్లాశాఖ వారిచే అమరజీవి పులుపుల వెంకటశివయ్య సాహిత్య పురస్కారం 1993 లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం ఇతని బిరుదులు పత్రికార శిరోమణి, సారస్వతశ్రీ మహామహోపాధ్యాయ.

మానవల్లి రామకృష్ణులు B A పట్టభద్రులైన తర్వాత వనపర్తి సంస్థానంలో విద్యాధికారిగా జీవితం ప్రారంభించారు. వీరు 1901 నుంచి 2 సం॥ ఉన్నారు. అప్పుడు ఆయన జీతం నెలకు 100/- జీతంతో ప్రారంభించాడు. వనపర్తి జీవితం మానవల్లి వారిని పరిశోధకునిగా తీర్చిదిద్దింది. తాళపత్ర గ్రంథాల కోసం శాసనాల కోసం వెదకుట ప్రారంభించారు.

తాళపత్ర గ్రంథాల సేకరణ చేసియున్నారు. వాటిని సంస్కరించి ముద్రించడం రాజసూయ యాగం వంటిది అదొక క్రతు. మరొక విధంగా అదొక శాస్త్రం ప్రాచీన శాసన లిపి తాళపత్ర లిపి సులభంగా పట్టుబడగినవి కావు. తాళపత్ర గ్రంథాలను వ్రాయడం వారు తలొక విధంగా వ్రాసేవారు.

వేటూరి ప్రభాకర శాస్త్రిగారి గొప్ప విమర్శకులు విమర్శకు సంతరించిన వారిలో ఒకరు. వారి విమర్శలకు పీఠికలు ఆలవాలమయ్యాయి, వారి విమర్శ కావ్య/ శైలి. ఔచితీ అర్థ/భావం కల్పనాచాతుర్యం భావ ప్రకాశనం స్పష్టత పరిజ్ఞానం అన్యకృతుల ఉపకారం లోకోక్తులు ఇతరుల ప్రభావం విశిష్టపద ప్రయోగాలు చమత్కృతులు ఇలా సాగుతుంది. విషయ బాహుళ్యానికి విస్తృతికి కూడ ప్రమాణకోటికెక్కినా ఈ పీఠికలు పెట్టింది పేరు. శ్రీకృష్ణరాయల రాయబారులైన నాయకులు తంజావూరు మధుర రాజ్యాలను ఏలారు. అప్పుడు తెలుగు సరస్వతి దక్షిణాన ముత్యాల పల్లకి ఎక్కి మురిసి పోయింది. దక్షిణ దేశంలో పుట్టిన తెలుగు ప్రబంధాలు వందలు వందలు వాటి ముకుర మొగం చూడక కొందరు వెక్కిరించారు, సమకాలిక రచయితలు రంగుజిమ్మినవి, వాటిని గురించి మెరుగు ఉన్నత విషయాలు తెలిపారు.

భాషాంశాలు

సంధులు వ్యాకరణము

తెలుగులో సంధి జరగడానికి పట్టే కాలము "సంహిత కాలము"

సంధి నిర్వచనం :- పూర్వ పర స్వరములకు పరస్పరము ఏకాదేశమగుటనే సంధి అందురు.

సంధిలో రెండు పదాలుంటాయి. మొదటి పదాన్ని పూర్వపదం అని రెండవ పదాన్ని పరపదము అందురు.

పాఠ్య ప్రణాళికలో సంస్కృత సంధులలో కేవలము 4 అచ్ సంధులు మాత్రమే చేర్చబడినవి.

1. సవర్ణదీర్ఘ సంధి :- అ, ఇ, ఉ ఋ లకు సవర్ణము లైన అచ్చులు పరమైనపుడు వాటి దీర్ఘము ఏకాదేశమౌతాయి.

Ex:- శివాలయం = శివ + ఆలయం

గురూపదేశము = గురు + ఉపదేశము.

2. గుణసంధి :- 'అ' కారమునకు ఇ, ఉ, ఋ లు పరమైనప్పుడు క్రమముగా ఏ, ఓ, అర్ అనే గుణాలు ఏకాదేశముగా వస్తాయి.

Ex దేవర్షి = దేవ + ఋషి

3 **వృద్ధి సంధి** :- అ కారమునకు ఏ, ఐలు పరమైనప్పుడు 'ఐ' కారము, ఓ, ఔలు పరము అయినప్పుడు 'ఔ' కారము ఏకాదేశమగును.

Ex ఏక + ఏక = ఏకైక

దివ్య + ఔషధి = దివ్యౌషధి

4 **యణాదేశ సంధి** :- ఇ, ఉ, ఋ అను అక్షరములకు అసమానమైన అచ్చు పరమైనచో క్రమముగా య్, వ్, ర్ లు ఆదేశమగును.

Ex :- అతి + అంతము = అత్యంతము

అను + అస్త్రము = అన్వస్త్రము

తెలుగు సంధులు

5 **అత్వ సంధి** :- అత్తునకు సంధి బహుళముగానగు

Ex :- సీత + అమ్మ = సీతమ్మ
మేన + అల్లుడు = మేనల్లుడు

6 **ఇత్వ సంధి** :- ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికముగానగు

Ex :- ఏమి + అంటివి = ఏమంటివి
ఎవరికి + ఎంత = ఎవరికెంత

7 **ఉత్వ సంధి** :- ఉత్తునకు అచ్చు పరమైనపుడు సంధి నిత్యము

Ex :- సోముడు + ఇతడు = సోముడితడు
వారు + ఉండిరి = వారుండిరి

8. **యడాగమ సంధి** :- సంధి లేనిచోట స్వరంబు కంటె పరంబయిన స్వరంబునకు యడాగమంబగు

Ex :- మా + అమ్మ = మాయమ్మ
మీ + ఇల్లు = మీయిల్లు

9. **గసడదవాదేశ సంధి :-**

ప్రథమమీది పరుషములకు గ స డ ద వ లు బహుళముగానగు.

Ex :- వాడు + కొట్టె = వాడుగొట్టె

10. **రుగాగమ సంధి :-** కర్మధారయమునందు పేదాది శబ్దములకు ఆలు శబ్దము పరంబగునప్పుడు రుగాగమంబగు.

Ex :- పేద + ఆలు = పేదరాలు
బీద + ఆలు = బీదరాలు

11. **టుగాగమ సంధి :-** కర్మధారయములందు ఉత్తునకు అచ్చు పరంబగునపుడు టుగాగమంబగు

Ex :- నిగ్గు + అద్దము = నిగ్గుటద్దము
పల్లె + ఊరు = పల్లెటూరు

12. **ఆమ్రేడిత సంధి :-** అచ్చునకు ఆమ్రేడితంబు పరమగునప్పుడు సంధి జరుగుతుంది.

Ex :- ఏమి + ఏమి = ఏమేమి
ఒకటి + ఒకటి = ఒకొకటి

అలంకారములు

మానవులకు అలంకారములు ఆభరణములు ఎలా అందాన్ని ఇనుమడింపు చేస్తాయో అలాగే కావ్యం మొదలై అందాన్ని ఇనుమడింపజేస్తాయి. గనుక వీటికి అలంకారములనే పేరు వచ్చింది.

అలంకారములు కావ్య కన్యకు నగల వంటివి.

అలంకారములు రెండు విధములు

1) శబ్దాలంకారములు

2) అర్థాలంకారములు

శబ్దాలంకారములు :- శబ్దాల వలన కలిగే అలంకారములను శబ్దాలంకారములంటారు. ఇవి అనుప్రాసము, యమకము, ముక్తపదగ్రస్తము అవి 3

1. **వృత్త్యను ప్రాస :-** ఒకటి గాని అంతకంటే ఎక్కువ హల్లులు గాని మరల మరల వచ్చినట్లు అయితే అది వృత్త్యనుప్రాసము అందురు.

Ex :- చిలుకలు కల కల పలికెను

అడిగెదనని కడు వడి జను

2. ఛేకానుప్రాస :- అర్థ భేదముల కూడిన హల్లుల జంట ప్రక్క ప్రక్కనే రావడం

Ex :- ఆంజనేయ స్వామి నీకు వంద వందనాలు

3 లాటానుప్రాస :- అర్థభేదం లేకపోయినా తాత్పర్య భేదం ఉండే హల్లుల జంట ప్రక్క ప్రక్కనే రావడం.

Ex :- కమలాక్షు నర్చించు కరములు కరములు

4 అంత్యానుప్రాస :- పద్యములో గాని, వాక్యములోగాని, గేయాలలో గాని చివర వచ్చే ప్రాస.

Ex :- కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బు బిళ్ల

5. యమకం :- అర్థ భేదంతో కూడిన హల్లుల జంట దూరం దూరంగా (వ్యవధానంతో] ప్రయోగిస్తే అది యమకం అవుతుంది.

Ex :- పురమునందు నంతి పురము నందు

6. **ఉపమాలంకారం** :- ఉపమానోపమేయాలకు మనోహరమైన పోలిక చెప్పబడినచో అది ఉపమాలంకారం అగును.

Ex :- రాణి ముఖము చంద్రబింబము వలె అందముగా ఉన్నది.

7. **రూపకాలంకారము** :- ఉపమానోపమేయములకు తేడా లేనట్లు అభేదము చెప్పటను రూపకం అందురు

Ex :- ఆమె ముఖము చంద్రబింబము

8 **ఉత్ప్రేక్షాలంకారము** :- ఉపమాన ధర్మ సామ్యము చేత ఉపమేయాన్ని ఉపమానం ఊహించడం ఉత్ప్రేక్షాలంకారం అవుతుంది.

Ex :- మండే ఎండ నిప్పుల కొలిమా అన్నట్లుంది

9 **అర్థాంతరన్యాసాలంకారం** :- సామాన్య/ విశేష వాక్యాలను ఒకదానితో ఒకటి సమర్థించిన యెడల అది అర్థాంతరన్యాసాలంకారం అవుతుంది.

Ex :- హనుమంతుడు సముద్రమును లంఘించెను.

స్వభావోక్తి :- జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లు అందంగా వర్ణించినచో అది స్వభావోక్తి అలంకారము

Ex :- లేడి చెవులు నిక్కించి చంచల నేత్రములతో బెదిరి చూచుచు చెంగు చెంగున పరుగిడుచున్నది.

అతిశయోక్తి :- ఒక వస్తువును ఉన్నదానికంటె అనేక రెట్లు అధికముగా చేసి చెప్పుటను అతిశయోక్తి అంటారు.

Ex :- ఆ పట్టణంలోని మేడలు ఆకాశమును తాకుచున్నవి.